www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 10 డిసెంబర్ 2023

5

తూర్పుగోదావరి

క్రీడా దుస్తులు అందించిన పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి - చాగల్లు

గ్రామీణ క్రీడా కారులను ప్రోత్స హించడానికి చాగల్లు జడ్‌పి హైస్కూల్లో 100 మంది వివిధ క్రీడాకారులకు పూర్వపు విద్యార్థి డాక్టర్ ప్రమీల, డాక్టర్ చిన్నబాబు దంపతులు క్రీడా దుస్తులను అందించారు. ప్రస్తుతం వారు హైదరాబ్‌లో నివాసమంటున్నారు. రూ.60 వేల విలువైన క్రీడా దుస్తులను పీడీ విజయలక్ష్మి, పిఇటి ప్రేమ్‌చంద్‌లకు శనివారం అందించారని హెచ్‌ఎం పి.వీర్రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రమీల తల్లిదండ్రులు గారపాటి బ్లెస్సింగ్ పుష్పవతి దంపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు .

ఎస్‌ఎస్‌ఎ సిబ్బంది వేతన వెతలు

- నాలుగు నెలలుగా అందని జీతాలు
- ఆందోళనలో సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు
- ఈ నెల 20 నుంచి నిరవధిక సమ్మెకు సమాయత్తం

వేతనాల కోసం ఈ నెల 8న కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న ఎస్‌ఎస్‌ఎ సిబ్బంది

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి

విద్యాశాఖ పరిధిలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు వేతన వెతలు ఎదుర్కొంటున్నారు. నాలగు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదు. రెగ్యులరైజ్ చేస్తామంటూ ఎన్నికల ముందు వైసిపి అధినేతగా జగన్ ఇచ్చిన హామీని సైతం నాలుగున్నరేళ్లలో అమలు చేయలేదు. జిల్లాలో సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్టులో 385 మంది ఉద్యోగులున్నారు. నాలుగు నెలలుగా రూ.3 కోట్లకుపైగా వేతనాలు బకాయిలు ఉన్నాయి. వేతనాలు లేక ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు.

సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టులో సిఆర్‌ఎంటిలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్లు, మండల లెవెల్ అకౌంటెంట్స్, మెసెంజర్స్, సహిత విద్యా రిసోర్స్ పర్సన్స్, భవిత ఆయ, ఫిజియోథెరపిస్టులు, హై స్కూల్స్ మరియు అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌లో పనిచేస్తున్న ఆర్ట్, క్రాఫ్ట్, పిఇటి పార్ట్ టైం టీచర్లుగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం వేతనాలు చెల్లించకపోవటం, సమస్యలను పరిష్కరించకపోవటంతో కోర్కెల సాధన కోసం సంఘంగా ఏర్పడి ఫెడరేషన్ ఆధ్వర్యంలో సమ్మెకు సిద్ధం అయ్యారు. ఇప్పటికే ఆందోళనా కార్యక్రమాలు చేపట్టారు. 8న కలెక్టరేట్ల వద్ద ధర్నాలు నిర్వహించి కలెక్టర్లకు వినతిపత్రాలు అందించారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో ఈ నెల 20 నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నారు.

ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్టులో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్‌చేయాలి. బకాయి వేతనాలు తక్షణమే విడుల చేయాలి. 4 నెలలుగా ఒకొక్క ఉద్యోగికి రూ. 80వేల వరకూ బకాయిలు ఉన్నాయి. నెలల తరబడి పెండింగ్ ఉండటంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం తక్షణమే బకాయి వేతనాలు విడుదల చేయాలి. న్యాయబద్ధమైన డిమాండ్లను నెరవేర్చాలి.

- ఎం.రఘునాథ్, సిఆర్‌పి సర్వశిక్ష అభియాన్

హామీలు బుట్టదాఖలు

ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రెగ్యులరైజ్ చేస్తామని ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదు. సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామని, అన్ని విధాలుగా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగుల కుటుంబాలను ఆదుకుంటామని చెప్పారు. ఒక్క సమస్యకు కూడా శాశ్వత పరిష్కారం చూపలేదు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రకటన చేసిన కనీస వేతనం జివోలను సైతం అమలు చేయలేదు. పిఆర్‌సి అమలు చేయకుండా, త్వరలో అమలు చేస్తున్నామని శాసన మండలిలోనూ, విద్యాశాఖ మంత్రి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చి మూడేళ్ళు గడిచినా దాని ఊసే లేదు. కొన్ని విభాగాలకు, కెజిబివి టీచర్లకు అరకొర జీతాలు పెంచి చేతులు దులుపుకున్నారు. కొన్ని విభాగాలకు పిఆర్‌సి అమలు చేయలేదు. మరో వైపు ఉద్యోగుల మధ్య విభేదాలు, విభజన సృష్టించే విధానాలను అమలు చేస్తూ, ఉద్యోగ సంఘాలతో మాట్లాడే సంప్రదాయాన్ని గాలికి వదిలేశారు. పాత వారికి జీతం పెంచలేదు. పార్ట్ టైం పేరుతో తక్కువ జీతాలు ఇచ్చే విధానాలను అమలు చేస్తున్నారు. ఒకే తరహా ఉద్యోగం చేస్తున్నా వేర్వేరుగా వేతనాలు అమలు చేయడం సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది.

ఉద్యోగుల డిమాండ్లు ఇవీ..

సమగ్ర శిక్షా ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి. లేదా ప్రస్తుతానికి అందరికీ కనీస వేతనం అమలు చేయాలి. పార్ట్ టైం విధానాన్ని రద్దు చేసి, ఫుల్ టైం కాంట్రాక్టు విధానాన్ని అమలు చేయాలి, పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్ హోదాను ఒషనల్ ఇన్‌స్ట్రక్టర్‌గా మార్చాలి. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి. రూ.10 లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యుటీ కల్పించాలి. సామాజిక భద్రత పథకాలు అమలు చేయాలి. ఉద్యోగ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచాలి. వేతనంతో కూడిన మెడికల్ లీవులు మంజూరు చేయాలి, మెరుగైన హెల్త్ స్కీం అమలు చేయాలి. సిఆర్‌ఎంటిలు డేటా ఎంట్రీ ఆపరేటర్స్, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్స్, మండల లెవెల్ అకౌంటెంట్స్, మెసెంజర్స్, ఆర్ట్, క్రాఫ్ట్, పిఇటి, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి. పని భారం తగ్గించాలి, అన్ని పోస్టులకు కచ్చితమైన జాబ్ ఛార్ట్ ఇవ్వాలి. ఫీల్డ్ లెవెల్‌లో తిరిగే సమగ్ర శిక్ష ఉద్యోగులకు బీమా సౌకర్యం అమలు చేయాలి. ఎక్స్ గ్రేషియా రూ.20 లక్షలకు పెంచాలి, పెండింగ్ ఎక్స్ గ్రేషియా లను వెంటనే చెల్లించాలి.మరణించిన ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలి, కారుణ్య నియమాలు చేపట్టాలి. మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవులు మంజూరు చేయాలి. ప్రతి నెలా ఒకటో తేదీకి వేతనాలు చెల్లించాలి, వేతనాలు కోసం సంవత్సరానికి సరిపడే బడ్జెట్ ఒకేసారి విడుదల చేయాలి.

మొలకెత్తిన ధాన్యాన్ని చూపుతున్న రైతులు

తరుగు లేకుండా కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

తరుగు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ డిమాండ్ చేశారు. శనివారం కొవ్వూరు మండలం దొమ్మేరులో తుపాను వల్ల మొలకలు వచ్చిన ధాన్యపురాశులను ఆయన పరిశీలించారు. వరి పంట హార్వెస్ట్ చేసి ఆరబెట్టిన ధాన్యం తుపానుకు వల్ల కురిసిన వర్షాలకు తడిసిపోయిందని, కొంత శాతం ధాన్యం మొలకలు వచ్చాయని రైతులు తెలిపారు. గోనె సంచులు సరైన సమయానికి ఇచ్చివుంటే నష్టం కలిగేది కాదన్నారు. మిల్లర్లు ధాన్యాన్ని తరలించకపోవడం వల్లే తడిచిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం బి.రాజులోవ మాట్లాడుతూ ధాన్యం తడిసిందనే పేరుతో బస్తాకి 6 నుంచి 10 కేజీలు తరుగు తీసేస్తున్నారని, మండల స్థాయిలో అధికార యంత్రాంగం ఇప్పటివరకు పాడైనా పంటను పరిశీలించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జరిగిన పంట నష్టాన్ని కలెక్టర్ కె.మాధవీలతకి ఫోన్‌లో రాజులోవ వివరించారు. మండల అధికారులను పంపిస్తామని, ధాన్యం కొనుగోలు చేస్తామని ఆమె చెప్పారన్నారు. మండలంలో అధిక సంఖ్యలో తడిచిన ధాన్యాన్ని రైతులు ఎండబెడుతున్నారని, అధికారులు ఇప్పటికైనా త్వరిత గతిన ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. తడిచిన, మొలకలు వచ్చిన ధాన్యాన్ని కూడా తరుగు లేకుండా కొనాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట రైతులు, కూలీలు ఉన్నారు.

నేడు చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

గోదావరి బాలోత్సవం, మాదేటి రాజాజీ ఆర్ట్ అకాడమీ, గోదావరి జిల్లాల కార్టూనిస్ట్ సంఘం, ఫోరం ఫర్ ఆర్టిస్ట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో దామెర్ల రామారావు సపాద శత(125వ) జయంతి వేడుకల సందర్భంగా డిసెంబర్ 10న చిత్రలేఖనం పోటీలు జరుగుతాయని నిర్వాహకులు పి.తులసి, మాదేటి రవి తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు రాజమహేంద్రవరంలోని దానవాయిపేట మున్సిపల్ హైస్కూల్(డిహెచ్‌ఎంఎస్)లో ఈ పోటీలు జరుగుతాయన్నారు. ఇప్పటివరకు పేర్లు నమోదు చేయించుకున్న వారు సకాలంలో హాజరు కావాలని,రిజిస్ట్రేషన్ చేయించుకోని వారు ఎవరైనా పోటీల్లో పాల్గొనదలిస్తే పోటీల ప్రారంభానికి గంట ముందుగా వచ్చి నమోదు చేయించుకోవాలన్నారు.

సబ్ జూనియర్స్ విభాగం (2,3,4 తరగతులు)లో నచ్చిన అంశంపై చిత్రాలు వేయొచ్చన్నారు. జూనియర్స్ విభాగం(5,6,7 తరగతులు) వారు పల్లె వాతావరణం, సీనియర్స్ విభాగం (8,9,10 తరగతులు) వారు పర్యావరణ పరిరక్షణ- మన బాధ్యత అంశాలపై చిత్రాలు వేయాల్సి ఉంటుందన్నారు. ప్రవేశం ఉచితమని, బహుమతి ప్రదానోత్సవ సభ సాయంత్రం 4 గంటలకు ఉంటుందని తెలిపారు.

55 మంది ఉద్యోగాలకు ఎంపిక

ప్రజాశక్తి - రాజమహేంద్రవరవం

నగరంలోని ప్రభుత్వ అటానమస్ కళాశాలలో శనివారం నిర్వహించిన జాబ్ డ్రైవ్‌లో 55 మంది విద్యార్థులు వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కె తెలిపారు. కళాశాల జవహర్ నాలెడ్జ్ సెంటర్ సమన్వయ కర్త డాక్టర్ బి.హరినాథ్‌రెడ్డి మాట్లాడారు. కళాశాలలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సెమినార్ హాల్లో విశాఖకు చెందిన నిర్మాణ్.ఆర్గ్ అనే సంస్థతో కలిసి నిర్వహించిన జాబ్ డ్రైవ్‌లో 125 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. నవత ట్రాన్స్‌పోర్ట్, ముత్తూట్ ఫైనాన్స్, పేటిఎం, అరబిందో ఫార్మా, డైకిన్ ఎసి, హేటిరో ల్యాబ్స్, హీరో మోటార్ కార్స్, టాటా క్యాపిటల్ ఫైనాన్స్, శ్రీరామ్ చిట్స్ అండ్ ఇన్సూరెన్స్, ఎన్ఎస్.ఇన్‌స్ట్రుమెంట్స్, నియోలింక్ కంపెనీ, అపోలో ఫార్మసీ వంటి సంస్థలు ఈ ఇంటర్వ్యూలు నిర్వహించాయన్నారు. ఎంపికైన వారికి వేతనం రూ.12 వేల నుంచి రూ.20వేల వరకూ ఉంటుందన్నారు. రాజమహేంద్రవరం, విశాఖ, హైదరాబాద్, సూళ్లూరుపేట శ్రీసిటీల్లో పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన వారికి ప్రిన్సిపల్, ఆయా కంపెనీల ప్రతినిధులు నియామక పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ ఈసుబ్ బాషా, రాము యఱ్రా తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన ఎంఎల్‌ఎ, ఈడీ

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని రఘుదేవపురం, నల్లగొండ, రాపాకలలో ముంపులో ఉన్న పొగాకు పంటలను టొబాకో బోర్డు ఈడి శ్రీధర్‌బాబు, ఎంఎల్ఎ జక్కంపూడి రాజా రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం రఘుదేవపురం గ్రామ సచివాలయంలో రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ ఏడాదిలో ఏ బ్యారన్లు రిజిస్ట్రేషన్ అయ్యాయో వాటిని ఒక యూనిట్‌గా తీసుకుని నష్టపరిహారం ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నష్టపోయిన పొగాకు రైతులు నారు వేసే పరిస్థితి నేడు లేదని, బోర్డు ద్వారా సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ సందర్భంగా టుబాకో బోర్డు ఈడి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రైతుల కష్టాలను తెలుసుకోవడానికి క్షేత్రస్థాయిలో ముంపుకు గురైన పొగాకు పంట పొలాలను స్వయంగా పరిశీలించామన్నారు. నాలుగు అడుగుల నీటిలో ఉన్న టుబాకో మొక్కలు ఎందుకు పనిచేయని పరిస్థితి ఏర్పడిందన్నారు. తన సర్వీసులో ఇంత గడ్డు పరిస్థితిని ఎన్నడూ చూడలేదని, పంట నష్టం ఎంత జరిగిందని అంచనా వేసిన తర్వాత రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు నివేదికలు అందించి రైతులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అనంతరం ఎంఎల్ఎ జక్కంపూడి రాజా మాట్లాడుతూ సీతానగరం మండలంలో పొగాకు పంటకు పెట్టింది పేరన్నారు. ఇక్కడ పండించే పంటకు రాష్ట్రవ్యాప్తంగా మంచి గిరాకీ ఉందన్నారు. కాని దురదృష్టవశాత్తు అకాల వర్షంతో రైతులు రాత్రికి రాత్రే కుదేలయ్యారన్నారు. నష్టపరిహారంగా రైతులకు న్యాయం చేయాలని, టొబాకో బ్యారన్‌పై తీసుకున్న రుణాలను రీషెడ్యూల్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే టొబాకో బోర్డు నుంచి రైతులకు నారు అందించే విధంగా ప్రయత్నం చేస్తే రైతులకు ఉపశమనం కలుగుతున్న భావంతో టుబాకో బోర్డు ఈడి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకొచ్చామన్నారు. అలాగే సీఎం దృష్టిలో ఉంచి కేంద్ర ప్రభుత్వానికి లేఖ ద్వారా రైతులు పరిస్థితిని వివరించి ఆదుకునే విధంగా చూస్తామన్నారు.

పాడైన పొగాకు పంటను టుబాకో బోర్డు ఈడీకి చూపుతున్న ఎంఎల్ఎ రాజా

నీట మునిగిన పంట పొలాలను పరిశీలిస్తున్న అధికారులు

రైతులందర్నీ ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి - తాళ్లపూడి

తుపాను కారణంగా నానా ఇబ్బందులు పడుతున్న రైతులందర్నీ ప్రభుత్వం ఆదుకునేలా చూడాలని తాడిపూడి సర్పంచ్ నామ గోపాలం అధికారులను కోరారు. హోం మంత్రి తానేటి వనిత ఆదేశాల మేరకు వివిధ శాఖల అధికారులు శనివారం మండలంలోని బయ్యవరం, తాడిపూడి గ్రామాల్లో నీట మునిగిన పంటలను పరిశీలించారు. అనంతరం రైతులతో సమావేశమయ్యారు. ఎంపిపి జొన్నకూటి పోసిరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు రైతులు మాట్లాడుతూ కోసి రోడ్డుపై ఆరబెట్టిన ధాన్యం నీటి పాలైందన్నారు. పొగాకు పంటకూ తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఎడిఎ చంద్రశేఖర్, ఇరిగేషన్ అధికారి భాస్కరరావు, మంత్రి ప్రతినిధులు ఉమామహేశ్వరరావు, హరీష్, తాడిపూడి సొసైటీ అధ్యక్షులు మండిగ గిరి తదితరులు పాల్గొన్నారు.

తుపాను బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

తుపాను ప్రభావంతో నివాసాలు కోల్పోయిన నాలుగు కుటుంబాలకు తక్షణ సాయంగా రూ.10 వేలు చొప్పున నిడదవోలు ఎంఎల్ఎ జి.శ్రీనివాస్ నాయుడు శనివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాను బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పంట నష్టపోయిన ప్రతి రైతునూ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. మండలంలోని కాల్దారిలో ఇటీవల సంభవించిన తుఫాను ప్రభావంతో ఇళ్లు కోల్పోయిన వాకలపూడి రాంబాబు, గారపాటి ఈశ్వరి, రాజాల శీను, తలపాకుల రామకృష్ణ లకు నగదుతో పాటు, 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ వంట నూనె, 2 కేజీలు ఉల్లిపాయలు, కేజీ బంగాళదుంపలు అందించారు. సాయం అందజేసిన ప్రభుత్వానికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామంలోని శ్రీ రామ రామలింగేశ్వర స్వామిని ఆయన దర్శించుకున్నారు. ఆలయంలో ఏర్పాటు చేసిన కార్తిక వన సమారాధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు నందిగం భాస్కరరామయ్య, సొసైటీ అధ్యక్షుడు అబ్బిన రాంబాబు, దేవస్థానం చైర్మన్ బొడ్డు కృష్ణారావు, అబ్బిన వీరవెంకట సత్యనారాయణ, బూరుగుపల్లి శ్రీనివాస్, బందరు మహాలక్ష్మి, సాధనాల ఉమారాయుడు, మంగ, మద్దిపేట రామసుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న ఎంఎల్ఎ శ్రీనివాస్‌నాయుడు

రైతులతో మాట్లాడుతున్న కుందుల

నష్ట పరిహారం అందించాలి

ప్రజాశక్తి - పెరవలి

తుపాను వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని టిడిపి సీనియర్ నాయకులు కుందుల వీరవెంకటసత్యనారాయణ డిమాండ్ చేశారు. ఊసులుమర్రులో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మొలకలు వచ్చిన ధాన్యాన్ని ఆయనప శనివారం పరిశీలించారు. నష్టంపై రైతులు సత్యనారాయణ ముత్యాల సత్తిబాబు,చోడపనీడి చిన్న శౌరయ్యలను అడిగి తెలుసుకున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. ఆర్‌బికెల్లో సంచుల కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. లను పంట నష్టం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి తులా చిన్నబాబు, కరుటూరి సరయ్య నాయకులు పాల్గొన్నారు

అతను అంతకంటే ప్రమాదం
అవినీతి భూతాన్నే మింగేశాడు..!

వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం

- ముఖ్యఅతిథులుగా హాజరైన మంత్రులు రోజా, వేణుగోపాలకృష్ణ
- సౌత్, వెస్ట్‌జోన్ నుంచి పోటీపడనున్న 800 మంది క్రీడాకారులు

క్రీడా జ్యోతిని వెలిగిస్తున్న మంత్రి రోజా, భరత్, మంత్రి వేణు తదితరులు

ప్రజాశక్తి - రాజానగరం

రాజానగరంలోని నన్నయ విశ్వవిద్యాలయంలో సౌత్ అండ్ వెస్ట్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్-2023-24 పోటీలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథులుగా టూరిజం, సాంస్కృతిక, యువజన, క్రీడాశాఖ మంత్రి ఆర్‌కె.రోజా, బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ హాజరయ్యారు. క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా విసి కె.పద్మరాజు అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ సభలో రోజా మాట్లాడారు. క్రీడల్లో రాణించి దేశానికి మంచి పేరుతేవాలని ఆకాంక్షించారు. మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ గెలుపోటములు సహజమని, ఓటమి నుంచి మరింత నేర్చుకుని ముందుకు సాగాలన్నారు. ఎంపీ మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ ఖేలో ఇండియా ప్రాజెక్టు తరపున రూ.20 కోట్ల నిధులకు ప్రపోజల్స్ పంపగా దానిలో మొదటి విడతగా రూ.8.3 కోట్లు విడుదలయ్యాయన్నారు. వీటిలో ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధుల్ని విడుదల చేసేలా కృషి చేస్తానన్నారు. రాజానగరం ఎంఎల్ఎ జక్కంపూడి రాజా మాట్లాడుతూ సీతానగరంలో మల్టీ లెవెల్ ఇండోర్ స్టేడియం, దివాన్ చెరువు పరిధిలో మరొక మల్టీ లెవెల్ ఇండోర్ స్టేడియం నిర్మాణాలను చేపడుతున్నామన్నారు. విసి పద్మరాజు మాట్లాడుతూ 11 రాష్ట్రాల నుంచి 90 విశ్వవిద్యాలయాలకు చెందిన సుమారు 800 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారన్నారు. వీరందరికీ తగిన ఏర్పాట్లు చేశామన్నారు. అనంతరం వివిధ రకాల క్రీడా పుస్తకాలను మంత్రులు ఆవిష్కరించారు. విసి వారిని శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.ధ్యానచంద్ర, సెంచూరియన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్.రాజు, జెఎన్‌టియుకె విసి విఆర్.ప్రసాదరాజు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా గవర్నింగ్ బాడీ మెంబర్, అర్జున అవార్డు గ్రహీత నీలంశెట్టి లక్ష్మి, వెయిట్ లిఫ్టింగ్ ఒలింపియన్ ఎం.వి.మాణిక్యాలు, ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ బడేటి వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

గుత్తుల కుటుంబానికి చందన పరామర్శ

ప్రజాశక్తి- కడియం

పితృ వియోగంతో బాధపడుతున్న కడియం గ్రామానికి చెందిన వైసిపి యువ నాయకులు గుత్తుల వాసు, సోమారాజులను ఆ పార్టీ రాజమహేంద్రవరం రూరల్ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ శనివారం పరామర్శించారు. తొలుత గుత్తుల వెంకట్రావు చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వాసు సోదరులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, నాయకులు సాకా సురేష్, పున్నమి రాజువీర్రాజు, లావేటి రమేష్, నరాల శ్రీను, గుత్తుల రమేష్ తదితరులున్నారు.

నేరాలు ఘోరాలు

లారీ ఢీకొని మహిళ మృతి

ప్రజాశక్తి - బిక్కవోలు

మండలంలో తొస్సిపూడిలో సాయిరాం రైస్ మిల్లు వద్ద లారీ ఢీకొని మహిళ మతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రామచంద్రపురానికి చెందిన గుత్తుల కృష్ణ తన భార్య లక్ష్మితో కలిసి బైకుపై దోసకాయ పల్లిలో బంధువుల ఇంటికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో తొస్సిపూడి సాయిరాం రైస్ మిల్లు వద్దకు వచ్చేసరికి బైకును వెనక నుంచి కర్రలు లోడుతో వెళ్తున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో లక్ష్మి (65) అక్కడికక్కడే మృతి చెందింది. కృష్ణకు స్వల్ప గాయాలయ్యాయి. బిక్కవోలు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన కృష్ణను 108లో అనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ బుజ్జిబాబు తెలిపారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పి

నేడు కేంద్ర మంత్రి సింధియా రాక

ఎయిర్ పోర్ట్ విస్తరణ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నేడు జిల్లాకు కేంద్ర పౌర విమానాయ, ఉక్కు శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా రానున్నారు. మధురపూడి విమానాశ్రయంలో టెర్మినల్స్ భవనం విస్తరణ పనులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. దీని కోసం విమానయాన శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేశారని, కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. శనివారం సాయంత్రం ఎస్పి పి.జగదీష్, విమానాశ్రయ ప్రాజెక్ట్ అధికారి ఎస్.జ్ఞానేశ్వర్‌రావు, ఎయిర్ పోర్టు ఇంజినీరింగ్, ఇతర అధికారులతో కలిసి ఆమె ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, మధురపూడి విమానాశ్రయానికి ఉన్న ప్రస్తుత టెర్మినల్ భవనానికి చెందిన భవన విస్తరణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 11.15 గంటలకు కేంద్ర మంత్రి విస్తరణ పనులకు భూమి పూజ, శంకుస్థాపన చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల , మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, జిల్లా ఇంఛార్జి మంత్రి సిహెచ్.వేణుగోపాల్, హోం మంత్రి తానేటి వనిత, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్‌రామ్, రాజానగరం ఎంఎల్ఎ జక్కంపూడి రాజా, ఇతర ప్రజా ప్రతినిధులు ,విమానయాన శాఖ ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొంటారని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 1.15 నుంచి మ.3.00 గంటల వరకు దోసకాయల పల్లిలో జరిగే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొంటారని తెలిపారు.

సిఎంను కలిసిన ఎంఎల్ఎ అశోక్

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామిని శుక్రవారం ముఖ్యమంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు శనివారం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. తుపాను ప్రభావం వల్ల నియోజకవర్గంలో ఉన్న పంట పొలాలు పూర్తిగా నీట మునిగాయని, రైతులను ఆదుకోవాలని కోరినట్టు ఎంఎల్ఎ తెలిపారు. 1996లో రూ.35 వేల లోన్‌తో ఇళ్లు నిర్మించారని, అవి ఇప్పుడు శిథిలావస్థకి చేరుకున్నాయన్నారు. మళ్లీ భారీ వర్షాలు సంభవిస్తే ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని అందుచేత వాటిని కూడా పరిష్కారం దిశగా ఆలోచన చేయాలని విన్నవించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి పుదుచ్చేరి కలెక్టర్‌తో సమావేశం నిర్వహించారని త్వరలో వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. యానాం, పరిసర ప్రాంత ప్రజలు బాగుండాలనే ఉద్దేశంతో ఆదివారం తను తలపెట్టిన హరిహర మహా యజ్ఞానికి రావాలని ఆహ్వాన పత్రికను ముఖ్యమంత్రి రంగస్వామి, హోమ్ మంత్రి నమశ్శివాయం కు అందజేసినట్లు తెలిపారు.

విజయలక్ష్మి సేవలు భినందనీయం

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామ పివిఆర్ హైస్కూల్లోనూ, ప్రస్తుతం వేమగిరి జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయినిగా పనిచేసి, 40 ఏళ్లు సేవలందించి ఉద్యోగ విరమణ చేసిన అజ్జరపు విజయలక్ష్మి సేవలు అభినందనీయమని పలువురు అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు శనివారం ఆమెను ఘనంగా సన్మానించారు. ముఖ్యఅతిథిగా ఎంపిపి అంబటి భవాని పాల్గొని ప్రసంగించారు. ఎందరో విద్యార్థులను తీర్చి దిద్దిన ఘనత ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మికి దక్కుతుందన్నారు. విజయలక్ష్మి, భర్త కృష్ణమూర్తితో కలిపి ఇద్దరినీ ఘన సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో ద్రాక్షారామం సర్పంచ్ కొత్తపల్లి అరుణ, ప్రధానోపాధ్యాయిని పిఎస్‌బిఎస్‌కె.సుందరి, ఉపాధ్యాయులు పాపాజీ, ఎపిఐడిసి డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్, ఉపాధ్యాయులు విఠల్, గిరిజాల వెంకట సుబ్రహ్మణ్యం, కోటిపల్లి అబ్బు, వ్యాయామ ఉపాధ్యాయులు ఆని శ్రీనివాస్, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా సోనియా పుట్టినరోజు

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం ఈదరపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అభిమానులు కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి స్వీట్లు పంచి ఘనంగా జరుపుకున్నారు. పండ్లు పంపిణీచేశారు.కార్యక్రమంలో నాయకులు ఎసిసి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, పిసిసి జనరల్ సెక్రెటరీ మహబూబ్ ఆరిఫ్, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు కుడుపూడి శ్రీనివాస్, అమలాపురం కన్వీనర్ వాకపల్లి రాంబాబు, మండల అధ్యక్షులు సాధనాలు చిన్న సత్యనారాయణ, నిమ్మకాయల ప్రసాద్, ఆకుల వెంకటరెడ్డి నాయుడు తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ పుట్టినరోజును ముమ్మిడివరం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు అవరణ లో ఏర్పాటు చేసిన భారీ కేక్ ను డిసిసి అధ్యక్షుడు కామన ప్రభాకర రావు కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో గెడ్డం సురేష్ బాబు, పి.ఉదయ భాస్కర వర్మ, వడ్డీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతల ఆశలు ఆవిరి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

తుపాను ప్రభావంతో రైతుల ఆశలు ఆవిరయ్యాయి. జిల్లావ్యాప్తంగా కళ్లాల్లో ధాన్యం తడిసిపోవటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ప్రభుత్వం వైపు ఆశగా చూస్తున్నారు. ఈ ఏడాది దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయి. బియ్యం ధరలు పెరగడంతో ధాన్యానికీ డిమాండ్ పెరిగింది. అయితే ఒక వైపు ప్రకృతి వైపరీత్యం, మరో వైపు ప్రభుత్వ నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంలా మారింది. గత వారంలో తుపాను కారణంగా కురిసిన వర్షాలకు ఎక్కడికక్కడే వరి పైర్లు నేలవాలడంతో పాటు, ధాన్యం రాశులు, అరటి, కూరగాయలు తదితర ఉద్యాన పంటలకు సైతం నష్టం వాటిల్లింది. ప్రభుత్వం సకాలంలో స్పదించి నిబంధనలను సడలిస్తే రైతులు తుఫానుకు ముందే ఒబ్బిడి చేసుకునే అవకాశం ఉన్నా ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. తేమ శాతం పేరుతో తాత్సారం చేయడంతో రైతులు ఆరబెట్టేందుకు అవస్థలు తప్పలేదు. మరో వైపు తుపాను సాకుతో వ్యాపారులు తక్కువ ధరలకు కొనుగోలు చేసి సొమ్ము చేసుకున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంటనష్టం గణన త్వరితగతిన ప్రారంభించి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకునే దిశగా చర్యలు తీసుకోవాలని రైతన్నలు కోరుతున్నారు.

అంగన్‌వాడీలు సమ్మెకు సమాయత్తం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ అంగన్‌వాడీలు చేపట్టిన ఆందోళనలు మిన్నంటాయి. గత 3 నెలలుగా దశలవారీ ఆందోళనలు నిర్వహిస్తున్న విషయం విదితమే. తాజాగా సమ్మెకు సమాయత్తం అవుతున్నారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను సాధించుకునేందుకు జిల్లాల వారీగా చేస్తున్న ఆందోళనలపై ప్రభుత్వం స్పందించలేదు. దీంతో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పిలుపునిచ్చింది. ఈ పిలుపుతో వందలాది మంది అంగన్వాడీలు కదం తొక్కారు. అంగన్‌వాడీలకు మద్దతుగా పలు ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు వెంటనడిచాయి. పాలక ప్రభుత్వాలకు హెచ్చరిక చేశాయి. ఈ వారంలో సమ్మెకు పిలుపు ఇచ్చినప్పటికీ తుపాను నేపథ్యంలో బాధితులకు పౌష్టికాహారం అందించాలనే సత్సంకల్పంతో తమ సమ్మెను 12వ తేదీకి వాయిదా వేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో స్పందంచి తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీలుకోరుతున్నారు.

దిగనంటున్న కూరగాయల ధరలు

కూరగాయల ధరలు కొండదిగనంటున్నాయి. గత నెల రోజులుగా ధరలు ఆకాశాన్నంటుతున్న విషయం విదితమే. టమోటా రూ.50 చొప్పున, కిలో మిచ్చి రూ.80 చొప్పున కొనుగోలుదారులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. చిక్కుడు కాయలు సైతం కిలో రూ.80 మార్కు దిగిరానంటున్నాయి. ఉల్లి ధరలు కేజీ రూ.60కి చేరాయి. టమోటా, ఉల్లిపాయలు ఈ రెండింటిలో ఏది ధర పెరిగినా వంట గదిలో రోజు గడవటం కష్టమే. అటువంటి ఈ ధరలు నెల రోజులుగా ఆకాశాన్నంటంటతో సామాన్యులకు కంటి మీద కునుకు కరువైంది. ఇక ఇతర కూరగాయలు సైతం కిలో రూ.50 పైమాటే. తుపాను నేపథ్యంలో తాజాగా కూరగాయల తోటలకు పంటనష్టం వాటిల్లింది. దీంతో మరి కొన్ని రోజులపాటు ఈ ధరలు నేలను తాకే అవకాశం లేదని వ్యాపారులు అభిప్రాయ పడుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ చూపి ధరలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని కొనుగోలు దారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

వణికిస్తున్న చలి

జిల్లాను చలి వణికిస్తోంది. ఒక వైపు శీతాకాలం మరోవైపు తుపాను కారణంగా రాత్రివేళ ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. దీనికితోడు పొగమంచు కూడా ఉండటంతో తెల్లవారుజామునే ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటే సంకోచిస్తున్నారు. మరోవైపు సీజనల్ వ్యాధులు చుట్టుముడుతున్నాయి. దీంతో ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. ఇటీవల జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. సౌకర్యాలు లేక రోగులు అవస్థలు పడుతున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికైనా వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తం కావాల్సి ఉంది.

బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావాలి

ప్రజాశక్తి - తాళ్లపూడి

ఆర్థిక ఇబ్బందులు, ప్రకతి వైపరీత్యాలతో అల్లాడుతున్న సమయంలో అభాగ్యులను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, టిడిపి ఆశయం కూడా ఇదేనని యువగళం తూర్పుగోదావరి జిల్లా శాఖ అధ్యక్షులు కాకర్ల సత్యేంద్రకుమార్ అన్నారు. తుపాను కారణంగా మండలంలోని అన్నదేవరపేటలో కొవ్వాడ వరద నీటిలో మునిగిన జాన్‌పేట ప్రజలకు శనివారం కూరగాయలు, నిత్యావసర వస్తువులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని పోచవరం, తుపాకులగూడెం, రాగోలపల్లి బయ్యవరం రెవెన్యూ గ్రామాల పరిధిలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. తుపాను బాధితులను, రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆయన వెంట కె.గణేష్, టి.భరత్, ఎం.శంకరం, పి.రాజు, ఆర్.పండు, కె.జగన్, పి.రమణ, ఎ.సుబ్రహ్మణ్యం, డి.సుబ్బారావు, సిహెచ్.సత్యనారాయణ, డి.శ్రీను ఉన్నారు.

కూరగాయలు అందిస్తున్న యువగళం సభ్యులు

ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి- కడియం

కడియం ఎంపిపి నెంబర్-1 పాఠశాలలోని భవిత కేంద్రంలో శనివారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వికలాంగులకు అందరకూ అండగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా వికలాంగ విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ ఆర్ఎస్ఎన్.మూర్తి, మండల విద్యాశాఖ అధికారులు వి.లజపతిరాయ్, వై.నాగేశ్వరరావు, హెచ్ఎం కె.లక్ష్మణ్‌కుమార్, ఐఇఆర్‌టి టీచర్లు కృష్ణవేణి, లోవ కుమారి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గిరిజాల బాబు

'తుపాను బాధితులకు అండగా జనసేన'

గోకవరం : తుపాను బాధితులకు జనసేన పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ జగ్గంపేట నియోజకవర్గం ఇన్‌ఛార్జి పాటంశెట్టి సూర్యచంద్ర అన్నారు. శనివారం మండలంలో ముంపునకు గురైన పొలాలు, తడిసిన కళ్లాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రభుత్వం మొదట తడిసిన ధాన్యాన్ని కూడా కొంటామని చెప్పి ఇప్పుడు మాట మార్చిందన్నారు. రైతులను ధాన్యం ఆరబెట్టుకుని రమ్మంటున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వం నష్టపోయిన రైతులను గుర్తించి ఎకరాకు రూ.20వేల పరిహారం అందించాలన్నారు. నష్టపరిహారం చెల్లింపులో జాప్యం జరిగితే పోరాటానికి జనసేన సిద్ధంగా ఉంటుందన్నారు. ఆయన వెంట దోసపాటి సుబ్బారావు, ప్రగడ ప్రభ, గవిని దుర్గాప్రసాద్, పదిలం మురళి ఉన్నారు.

కుంగిన రహదారి

కుంగిన ఆర్ అండ్ బి రోడ్డు

ప్రజాశక్తి - పెరవలి

మండలంలో నిడదవోలు -నరసాపురం ఆర్ అండ్ బి రోడ్డు ఉసులుమర్రు, తీపర్రు గ్రామల మధ్య నరసాపురం మొయిన్ కెనల్ వైపు రెండు చోట్ల కుంగిపోయింది. కానూరు నుంచి కాకరపర్రు వరకు గతేడాది ఈ రోడ్డును వేశారు. ప్రస్తుతం ఈ రోడ్డు గుంతలమయంగా మారింది. నిత్యం ఈ రోడ్డుపై పంగిడి నుంచి క్వారీ, కంకర లారీలు రాకపోకలు సాగిస్తున్నాయి. అలాగే పెండ్యాల, కానూరు, తీపర్రుల్లో ఇసుక ర్యాంపుల నుంచి ఇసుకలోడు లారీలు నిత్యం వందల సంఖ్యలో ఇదే రోడ్డుపై రాకపోకలు సాగించడంతో రోడ్డు ధ్వంసం అవుతుందని స్థానికులు చెబుతున్నారు. రోడ్డు కుంగిపోవడానికి కూడా భారీ వాహనాల రాకపోకలే కారణమని వారంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

ఎండు తెగులు నివారణా చర్యలు చేపట్టండి

ప్రజాశక్తి-కడియం

చామంతి తోటలకు వచ్చే ఎండు తెగులుకు నివారణా చర్యలు చేపట్టాలని కడియం ఉద్యాన వన శాఖ అధికారి డి.సుధీర్ కుమార్ రైతులకు సూచించారు. పొట్టిలంకలో చామంతి పూల తోటలను కడియం మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు ఈలి గోపాలరావుతో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా చామంతి తోటల్లో నీరు నిల్వ ఉండిపోయిందన్నారు. ఫలితంగా ఎండు తెగులు సోకిందన్నారు. దీనివల్ల మొక్కలు ఎండిపోతున్నాయని తెలిపారు. దీని నివారణకు తక్షణమే కార్బండిజం రెండు గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. ఆ తరువాత రెండు లేదా మూడు రోజులకు సూక్ష్మ పోషకాలను పిచికారీ చేయడం ద్వారా పూల తోటలను సంరక్షించుకోవచ్చని తెలిపారు. వారి వెంట సర్పంచ్ కొత్తపల్లి సత్యవతి, శాప్ డైరెక్టర్ భీమిరెడ్డి నాగేంద్ర, రైతులు పరిమి సురేష్, కామిరెడ్డి సత్తిబాబు ఉన్నారు.

చామంతి మొక్కలను పరిశీలిస్తున్న ఉద్యాన శాఖ అధికారి

మల్లవరంలో పశువైద్య శిబిరం

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలం మల్లవరంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి ఉచిత పశువైద్యశిబిరాన్ని ప్రారంభించారు. పశువులకు గొంతువాపు నివారాణా టీకాలు వేశామని పశు వైద్యులు ముఖేష్ తెలిపారు. ఈ పశు వైద్య శిబిరాన్ని ఉపసర్పంచ్ కోడూరి కాశీ గంగాధరరావు ప్రారంభించారు. గొంతు వాపు టీకాలు కార్యక్రమాన్ని ఎంపిటిసి సభ్యులు ఎల్.నాగసూర్య ప్రభావతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు డివిజన్ ఉప సంచాలకులు డాక్టర్ జి.రాధాకృష్ణ, ఎడి డాక్టర్ ఎ.వెంకటరెడ్డి పాడిరైతులకు అందించే పథకాలను వివరించారు. 32 మంది పాడి రైతులకు ఉచితంగా ఖనిజ లవణ మిశ్రమాలను, లివర్ టానిక్‌లు అందించారు. 9 ఆవులు, 34 గేదెలకు చికిత్సలు, 14 గర్భకోశ వ్యాధి చికిత్స, నట్టల నివారణ మందులు-48, గొంతు వాపు వ్యాధి టీకాలు -94 పశువులకు ఇచ్చామని వైద్యాధికారులు యు.ముఖేష్, బి.గిరీషా, ఎస్.సుజిత తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది కె.రాజశేఖర్, గౌతమ్‌కుమార్, విజయలక్ష్మి, శ్రీమన్నారాయణ, నాగేశ్వరరావు, అంబేద్కర్ పాల్గొన్నారు.

పాడి రైతులకు పశువుల మందులను అందిస్తున్న వైద్యులు

మృతుని కుటుంబానికి జనసేన చేయూత

ప్రజాశక్తి - గోపాలపురం

అనారోగ్యంతో చనిపోయిన గుమ్మడి రాజు పిల్లల చదువుకు బాధ్యత తీసుకుని, వారి ఇంటి నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు హామీ ఇచ్చారు. శనివారం మండలంలోని చిట్యాలలో అనారోగ్యంతో మృతి చెందిన గుమ్మడి రాజు కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. పార్టీ తరపున రూ.10వేల సాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ తరపున చనిపోయిన వ్యక్తి పిల్లల చదువులకి బాధ్యత తీసుకుంటానన్నారు. జనసేన- టిడిపి అధికారంలోకొచ్చిన వెంటనే శిథిలా వస్థలో ఉన్న ఇంటిని పునర్నిర్మిస్తామని తెలిపారు. ఆయన వెంట పోసిన గణపతి, సూర్యభగవాన్, రాంలీలా, గెద్దాడ సత్యనారాయణ, మల్లిబాబు, శ్యామ్‌బాబు, పవన్‌కుమార్, నూతంగి శ్రీను, గుమ్మడి ఆరోల్, డి.వెంకట్రావు ఉన్నారు.

సాయం అందిస్తున్న జనసేన నాయకులు

దస్తావేజులు పోయినవి

కాకినాడ జిల్లా, ఏలేశ్వరం మండలం, ఏలేశ్వరం నగర పంచాయతి కాపురస్తులైన పల్లి అప్పలనాయుడు, తండ్రి: బంగారయ్య అను నాకు గల 369/2015 నంబరు కలిగిన ఇంటి స్థలం దస్తావేజులు 20-11-2023వ తేదీన మా ఇంటి నుండి బాలాజి చౌక్ సెంటర్‌కు జిరాక్స్ నిమిత్తం తీసుకురాగా పడిపోయినవి. కావున ఆచూకీ తెలిసినవారు ఈక్రింద అడ్రస్‌కు తెలియజేయగలరు.

పల్లి అప్పలనాయుడు
డో.నెం. 2-208, షిరిడి నగర్
ఏలేశ్వరం గ్రామం, ఏలేశ్వరం మండలం
కాకినాడ జిల్లా, పిన్: 533429
సెల్: 94414 63379

ఒరిజినల్ దస్తావేజు పోయినవి

షేక్ అన్వర్ భాషా, S/o. బషీర్ సాహెబ్, డో.నెం. 76-2-4, గోరక్షణపేట, రాజమండ్రి, తూ॥గో॥ జిల్లాలో నివసిస్తున్న నా యొక్క **9135/1993 నెంబర్లు** గల ఒరిజినల్ ఇంటి దస్తావేజులు **1-12-2023వ తేదీన** నేను నా ఇంటి నుండి తాడితోట సెంటర్‌లో జిరాక్స్ తీయించుకొని వచ్చుచుండగా తాడితోట సెంటర్ మార్గం మధ్యలో ఎక్కడో పడిపోయినవి. ఎంత వెతికిన కనిపించలేదు. ఎవరికైన పై నెంబరు ఒరిజినల్ ఇంటి దస్తావేజులు దొరికినయెడల ఈక్రింది అడ్రసుకు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

షేక్ అన్వర్ భాషా
డో.నెం. 76-2-4, గోరక్షణపేట
రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా
సెల్: 90304 12326

ఒరిజినల్ దస్తావేజు పోయినవి

మా ఆస్తి తాలూకు ది. 08-11-1971 తేది గల ఒరిజినల్ రిజిస్టర్డ్ పారిఖత్తు దస్తావేజు (దస్తావేజు నెం. 1616/1971, ఎస్.ఆర్.ఓ., పెద్దాపురం) ది. 06-12-2023వ తేదీని ఆర్.బి.కొత్తూరు నుండి పెద్దాపురంలో నేను జిరాక్స్ నిమిత్తం వెళ్లుచుండగా దారిలో పడిపోయినవి. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది అడ్రస్ నందు తెలియపర్చవలెను.

గుణ్ణం మధు ప్రియ,
భర్త: గుణ్ణ సతీష్‌కుమార్
డోరు నెం.10-64, యార్లగడ్డ వారి వీధి
జి.మేడపాడు (సామర్లకోట మండలం)
సెల్: 9494406268

ప్రకటన



కీ॥శే॥ **యనమదల సూరన్న** (లేటు)

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం రూరల్ మండలం, సమనస పంచాయతి, రంగాపురం గ్రామ కాపురస్తులు యనమదల సూరన్న, S/o. చంద్రయ్య గారి భార్య మాణిక్యం గారు వ్రాయించి ఇచ్చిన ప్రకటన.

నా భర్త **యనమదల సూరన్న** రంగాపురం గ్రామంలో మా ఇంటి వద్ద 11-4-1993 సం॥రంలో మరణించారు. వీరి మరణం నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: **యనమదల మాణిక్యం**
డోరు నెం. 6-14, రంగాపురం గ్రామం
సమనస పంచాయతి, అమలాపురం రూరల్ మండలం
సెల్: 83339 61469

బహిరంగ ప్రకటన

నా క్లయింటు దుగ్గిరాల రాణి, W/o. శ్రీనివాసరావు, వాదాలకుంట, గోపాలపురం మండలం, ఈస్ట్ గోదావరి జిల్లా, నా క్లయింటుకు సంబంధించిన పబ్లిక్ నోటీసు జారీ చేయబడినది.

నా క్లయింటు భర్త అయిన దుగ్గిరాల శ్రీనివాసరావు గారు తన భార్య అయిన దుగ్గిరాల రాణి గారికి ఈ క్రింది షెడ్యూల్ ప్రాపర్టీ Sattlement deed గా Doc No. 6558/2023, Date: 30-10-2023 న వ్రాసి ఇచ్చారు. ఆ డాక్యుమెంట్‌కి సంబంధించిన లింక్ డాక్యుమెంట్ తేది. 18-11-20006, Doc. No. 3326/2006, dt. 21-07-2023 న వాదాలకుంట నుండి గోపాలపురం బైక్ పైన వెళ్ళుతుండగా మార్గ మధ్యలో ఎక్కడో జారిపోయినది. ఎవరికైనా దొరికిన లేక ఎటువంటి అభ్యంతరం ఉన్ననూ ఈ ప్రకటన ఇచ్చిన 7 రోజుల లోపుగా ఈ క్రింది అడ్రస్‌కు తెలియచేయగలరు.

షెడ్యూలు

తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం మండలం, అనంతపల్లి SRO Limits, వాదాలకుంట గ్రామం, స్థలం నందు 484 Sq.yards extent D.No. 1-115, R.S. No. 277 హద్దులు.

తూర్పు: దుగ్గిరాల రాంబాబు గారి స్థలం.
పడమర: జుజ్జవరపు బ్రహ్మన్న వగైరాల స్థలం.
ఉత్తరం: రాజా వీధి.
దక్షిణం: దుగ్గిరాల రంగారావు గారి ఇల్లు, స్థలం.

పమ్మి వి.నాగ వీరభద్రుడు
అడ్వకేట్, తాడేపల్లిగూడెం
ప॥గో॥జిల్లా, సెల్: 7702311197

PUBLIC NOTICE

The Public Notice is given in instructions of my client Smt. Duggirala Rani, W/o. Srinivasa Rao, Vadalakunta Village, Gopalapuram Mandalam, East Godavari District.

That my client have below mentioned schedule property under settlement deed Doc. No. 6558/2023 executed by Duggirala Srinivasa Rao to that document the Link Document date 18-11-2006, Doc. No. 3326/2006. We lost during my clients transit by two wheeler to Gopalapuram on 21-07-2023 therefore the public notice is issued to all that anybody has custody of the said original lost document over the schedule property they shall come forward with documentary proof within seven days of tis notice to the under signed. Else of shall be demand that there are no claims or objection over the schedule property and transaction wioll be proceed with.

SCHEDULE

East Godavari Di., Gopalapuram Mandalam, Ananthapalli SRO limits Vadalakunta extention of 484 sq.yards site Door No. 1-115, R.S. No. 277 of Vadalakunta bounded:

EAST: Site of Duggirala Rambabu.
SOUTH: Site & House of Duggirala Rangarao.
NORTH: Raja Street.
WEST: Site of Jujjavarapu Brahmanna others.

PAMMI V.NAGA VEERABHADRUDU
Advocate, Tadepalligudem
W.G.Dist., Cell: 7702311197

ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో : పిఠాపురం
H.M.O.P. No. 153/2023

Between :
PURITIPATI LAKSHMAREDDY ...Petitioner
and
PURITIPATI LOVA LAKSHMI ...Respondent

To,
Puritipati Lova Lakshmi,
W/o. Lakshmareddy,
Ambativari Veedhi, Jamulapalli Village,
Pithapuram Mandal, Kakinada District.

పై పిటీషనరుకు, మీకు జరిగిన వివాహమును రద్దు చేయమని Divorce కోరుచూ పై కోర్టునందు పిటీషను దాఖలు చేయగా **ది. 14-12-2023కు** మీ హాజరు నిమిత్తం వాయిదా అయి ఉన్నది. మీరు కోర్టువారు పంపిన నోటీసు తీసుకోనందున పేపర్ ప్రకటన ద్వారా ఆర్డర్ వేసియున్నారు. కావున మీరు **ది.14-12-2023వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఎదుట మీరు స్వయముగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయి మీ అభ్యంతరములు తెలియజేసుకోవలెను. అట్లు కాని యెడల సదరు వ్యాజ్యం మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా తెలియచేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులమేరకు //

పడాల రవి, అడ్వకేట్
డో.నెం. 1-5-10, M.R. పేట
పిఠాపురం.
పిఠాపురం
ది.08-12-2023
సెల్: 98480 11614

మహారాజశ్రీ 6వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 172/2023, I.A. No. 173/2023 in O.S. No. 355/2023

Between:
Smt. Kotturi Lakshmikantham, W/o. KLN Murthy (late), aged 67 years, Occ: House wife, Dr.No. 65-9-4F, GFB, Sneha Apartment, Near GPT, Ashoknagar, Kakinada - 533003, A.P.
...Petitioner/ Plaintiff
AND
R-1: Kalluri Yashpal Reddy, S/o. Kalluri Sesha Reddy (late), Dr.No. 47-2-9, Y-Junction, Chittoori Residency, Rajahmundry 533103.
...1st Respondent/ Defendant

పై నెంబరు పిటిషన్‌లో 1వ రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 14-12-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి
05-12-23
జి.ఆనంద్‌కుమార్
అడ్వకేట్, రాజమండ్రి
సెల్:9908484801

వేలం నోటీసు ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 4/2019, O.S. 176/2010

బిట్వీన్:
అన్నందేవుల వెంకటరావు ***...D.Hr/వాది***
మరియు
భూడిద లక్ష్మి ***...J.Dr./ప్రతివాది***

To:
J.Dr: భూడిద లక్ష్మి, (భర్త) రాజబాబు, డోరు నెం. 7-1-400/25/2, సర్కిల్ నెంబరు: 7, ఎస్.ఆర్.నగర్, తూర్పు శ్రీనివాస కాలనీ, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.

దావాలో గ్రాంటు కాబడిన డిక్రీ ప్రకారం బాకీ సొమ్ము వసూలు కొరకు E.P. షెడ్యూలు ఆస్తిని వేలం వేయమని D.Hr కోరగా మీ అభ్యంతరము తెలుపుటకు **ది. 11-12-2023వ తేదీని కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి తెలుపుకోవలెనని, ఈ వేలం నోటీసు ద్వారా తెలుపడమైనది. లేనిచో మీ పరోక్షమున E.P. తీర్మానము కావునని, ఈ ప్రకటన ద్వారా కోర్టు వారి ఆర్డరు ప్రకారము మీకు తెలియజేయడమైనది.

డి.వి.ఎస్.ఎస్.రామచంద్రరావు
పిటీషనరు తరపు అడ్వకేటు
పెద్దాపురం, సెల్: 9985691536

మహారాజశ్రీ పిఠాపురం 12వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టులో
O.P. No. 152/2023

బిట్వీన్:
ఎద్దు అప్పలరాజు **-పిటీషనర్**
మరియు
ఎద్దు (బండి) సంధ్య **-రెస్పాండెంటు**

ఎద్దు (బండి) సంధ, భర్త: ఎద్దు అప్పలరాజు, తండ్రి: బండి కామేశ్వరరావు, గృహిణి, వయస్సు 22 సం॥లు, డోర్ నెంబర్: 4-0, జామ్ తోట, కొత్త కందరాడ గ్రామం, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు గల పిటీషనులో పైన తెలుపబడిన కోర్టులో మీరు రెస్పాండెంటు అయి వున్నారు. కావున ఈ ప్రకటన ద్వారా మీకు తెలుపబడినది ఏమనగా పైన తెలుపబడిన కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ మీరు బుద్ధిపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున **ది. 18-12-2023వ తేదీన పై కేసులో మీకు వాయిదా అయి ఉన్నది. కావున ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు ప్రత్యక్షంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని వచ్చి మీకు ఏవిధమైన ఆక్షేపణలు ఉన్నా తెలుపగలరు. లేనిచో మీకు పరోక్షంగా తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ప్రచురించడమైనది)

వాయిదా తేది: 18-12-2023

గుదిమెళ్ళ శ్రీ భాస్కరాచార్యులు
అడ్వకేట్, పిఠాపురం
సెల్: 8121678123

బహిరంగ వేలం ప్రకటన
మహారాజశ్రీ రాజోలు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 13/2021 in O.S. No. 67/2019

Between:
కందుల సత్యనారాయణ, S/o. బుచ్చియ్య, వయస్సు 65 సం॥లు, MIG-112, వ్యాపారం, నెం. 1-99/1, వ్యవసాయం, APHB Colony, పాలకొల్లు, పాలకొల్లు JCJ. ***...DHR /ప్రతివాది***
AND
సాగి వీర వెంకట సత్య సాయిబాబా వర్మ, S/o. నరసింహ రాజు, వయస్సు 56 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 2-107, సత్తెమ్మ తాడి వద్ద, గోగన్నమఠం, మామిడికుదురు మండలం, రాజోలు JCJ.
...J.Dr/ప్రతివాది

పై నెంబరు పిటిషన్‌లో డిక్రీ బాకీ రాబట్టుకొనే నిమిత్తం ఈ దిగువ ఉదహరించిన J.Dr/ప్రతివాది తాలూకు E.P. షెడ్యూలు దాఖల స్థిరాస్తిని బహిరంగంగా పై కోర్టు వారి ఎదుట వేలం వేయుటకు తీసుకుని రాబడినది. శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ దిగువ షెడ్యూల్ దాఖల స్థిరాస్తిని **ది. 20-12-2023వ సంవత్సరం తేదీన ఉదయం 10.30 గంటలకు** వేలం వేయుదురని ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయడమైనది. వేలం పాటలో పాల్గొనదలచినవారు పై తేదీన హాజరై వేలం పాటలో పాడుకొనవచ్చును. ఇతర వివరాలకు DHR/ వాది గారి అడ్వకేటు గారి ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

వేలపు ఆస్తి వివరములు

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, (తూర్పుగోదావరి జిల్లా) మామిడికుదురు మండలం, మామిడికుదురు సబ్-రిజిస్ట్రార్ చేరిన గోగన్నమఠం గ్రామపంచాయితీలో చేరిన గోగన్నమఠం గ్రామం తాలూకు ఇళ్ళ స్థలం జిరాయితీ మెరక రి.స. నెం. 156/5లో య. 0-27 సెంట్లు, 1307 చదరపు గజాలుకు హద్దులు.

తూర్పు: సాగి వరహాలరాజు గారి భూమి.
దక్షిణం: పంట కాలువ.
పడమర: భూపతిరాజు కొండలరాజు గారి భూమి.
ఉత్తరం: భూపతిరాజు కొండలరాజు గారి భూమి.

ఇందలి నానావిధ ఫలవృక్షములు మరియు సమస్త ఈజిమెంటరీ హక్కులతో సహా వేలం వేయబడును.

1. DHR/ వాది గారి కిమ్మత్తు: రూ. 15,00,000/-
2. శ్రీ కోర్టు అమీనా గారి విలువ: రూ. 20,00,000/-
3. మార్కెట్/ సబ్-రిజిస్ట్రార్ గారి విలువ: రూ. 16,99,100/-

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

ఎం.వి.సత్యనారాయణ
DHR/ వాది తరుపున న్యాయవాది, రాజోలు
రాజోలు
02-12-2023
సెల్: 8919301455
9440152592